ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 30.04.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. జమ్మూ తావి రైల్వే స్టేషన్ నుండి పొడిగించిన జమ్మూ-శ్రీనగర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ సేవలను రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈరోజు ప్రారంభించారు.

2. ప్రతి భారతీయ ముస్లింకు హజ్ యాత్రను అందుబాటు ధరల్లో అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని - కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

3. బుద్ధ పూర్ణిమ సందర్భంగా దేశ ప్రజలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుభాకాంక్షలు తెలియజేశారు.

4. ఐపిఎల్ క్రికకెట్లో భాగంగా ఈరోజు అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడతాయి.

**EVE VAISHNAW - VANDE BHARAT**

రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈరోజు జమ్మూ తావి రైల్వే స్టేషన్ నుండి పొడిగించిన జమ్మూ-శ్రీనగర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి... జమ్మూ, శ్రీనగర్ మధ్య రైలు అనుసంధానం అందుబాటులోకి రావడంతో రైల్వే రంగంలో ఒక గొప్ప మార్పు చోటుచేసుకుందని అన్నారు. దీంతో దేశ వ్యాప్తంగా ఉన్న ప్రయాణికులకు జమ్మూ కాశ్మీర్‌లోని కొండ ప్రాంతాలకు సులభంగా చేరుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. జమ్మూ కాశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు తర్వాత ఈ ప్రాంతం నిరంతర అభివృద్ధికి సాక్ష్యంగా నిలుస్తోందని

మంత్రి గుర్తు చేశారు. గత ఏడాది జూన్‌లో కత్రా నుండి కాశ్మీర్ వరకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభించిన వందే భారత్ సేవలకు మంచి స్పందన లభించిందని, మొదటి రోజు నుండే ఈ రైళ్లు వంద శాతం నిండుగా నడుస్తున్నాయని వైష్ణవ్ వెల్లడించారు.

**బైట్ … వైష్ణవ్**

కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ… జమ్మూ కాశ్మీర్‌కు నేరుగా రైలు సౌకర్యం కలగడం వల్ల ప్రయాణం సులభతరం కావడమే కాకుండా, రవాణా సామర్థ్యం పెరిగి వ్యాపార కార్యకలాపాలకు ఊతం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**NSD**

**REV MINORITY AFFAIRS-HAJ**

ప్రతి భారతీయ ముస్లింకు హజ్ యాత్రను అందుబాటులో, సరసమైన ధరలో అందించడానికి కట్టుబడి ఉందని - కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. హజ్ విమాన ప్రయాణ ఛార్జీల పెంపుపై వివిధ మీడియా వేదికల్లో వెలువడుతున్న ఆందోళనల నేపథ్యంలో మంత్రిత్వ శాఖ సోషల్ మీడియా ద్వారా ఈ వివరణ ఇచ్చింది. పశ్చిమాసియా సంక్షోభం కారణంగా పెరిగిన ఇంధన ధరల దృష్ట్యా విమానయాన సంస్థలు ఒక్కో ప్రయాణికుడిపై 300 నుండి 400 డాలర్ల అదనపు భారాన్ని డిమాండ్ చేసినప్పటికీ, ప్రభుత్వం దానిని కేవలం 100 డాలర్లకు పరిమితం చేసిందని వివరించింది. ప్రభుత్వం ఈ భారాన్ని తామే భరిస్తూ యాత్రికులపై పెద్దగా ప్రభావం పడకుండా రక్షిస్తోందని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

**NSD**

**కిషన్ రెడ్డి**

మాడవసారి దేశ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా మే 10వ తేదీన తెలంగాణకు విచ్చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ సుమారు 7 వేల 823 కోట్ల విలువైన పలు కీలక అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతారని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఈరోజు పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ… రాష్ట్రంలో పలు రైల్వే స్టేషన్లను జాతికి అంకితం చేయడంతో పాటు జాతీయ రహదారి నిర్మాణ పనులకు

ప్రధానమంత్రి శంకుస్థాపన చేస్తారని తెలిపారు. రాష్ట్రంలో వెయ్యి కోట్ల కేంద్ర నిధులతో నిర్మిస్తున్న కేంద్ర గిరిజన విశ్వ విద్యాలయం, తార్నాక లోని నేషనల్ సైన్స్ సెంటర్, జహీరాబాద్ లోని నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు వివిధ స్థాయిలలో నిర్మాణ దశలో ఉన్నాయని, అలాగే వరంగల్ లోని కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ ను కూడా పూర్తి చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్న సంకల్పంతో ప్రధానమంత్రి పని చేస్తున్నారని మంత్రి చెప్పారు.

బైట్ ... కిషన్ రెడ్డి

ఎం.ఎస్.ఎం

**SHIVRAJ SINGH CHOUHAN - ODISHA**

కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రేపు ఒడిశాలో పర్యటిస్తారు. పర్యటనలో భాగంగా రాయగడలో గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ సందర్భంగా 'ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన-IV' ను ప్రారంభిస్తారు. ఈ పథకం కింద దాదాపు 1,698 కోట్ల రూపాయల వ్యయంతో 17 వందలకు పైగా కిలో మీటర్ల పొడవైన 827 రోడ్డు ప్రాజెక్టులను చేపట్టనున్నట్లు గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ తెలిపింది. ఒడిశా ఇప్పటికే PMGSY కింద గణనీయమైన పురోగతిని సాధించిందని, ఇప్పటి వరకు రాష్ట్రంలో 74 వేల 725 కిలో మీటర్ల పొడవైన 17 వేల 963 రోడ్లు, 707 వంతెనలు మంజూరయ్యాయని వెల్లడించింది. మెరుగైన రవాణా సౌకర్యాల ద్వారా వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవడానికి ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని మంత్రిత్వ శాఖ వివరించింది.

**NSD**

**PREZ- BUDDHA PURNIA EVE**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుద్ధ పూర్ణిమ సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. భగవాన్ బుద్ధుని జన్మ, జ్ఞానోదయం, మహా పరినిర్వాణం వంటి చారిత్రక ఘట్టాలకు ఈ పవిత్ర దినం చిహ్నమని ఒక సందేశంలో పేర్కొన్నారు. బుద్ధుడు బోధించిన కరుణ, అహింస, శాంతి, జ్ఞానం అనే సందేశాలు మానవాళికి ఎల్లప్పుడూ దిశానిర్దేశం చేస్తూనే

ఉంటాయని అన్నారు. అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న నేటి ప్రపంచంలో శాంతి, సహనం, పరస్పర సామరస్యంతో జీవించడానికి బుద్ధుని బోధనలు అందరికీ స్ఫూర్తినిస్తాయని రాష్ట్రపతి తెలిపారు.

**NSD**

**SIKKIM -CJI CONCLAVE**

సిక్కిం రాజధాని గాంగ్‌టక్‌లో రేపటి నుండి 'సాంకేతికత - న్యాయ సంస్కరణలు' అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు జరుగుతుంది. సుప్రీంకోర్టు ఈ-కమిటీ సహకారంతో సిక్కిం హైకోర్టు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్, సిక్కిం ముఖ్యమంత్రి ప్రేమ్ సింగ్ తమాంగ్ గోలే ఇతర ప్రముఖులతో కలిసి ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. ఇదే వేదికపై సిక్కిం రాష్ట్రాన్ని కాగిత రహిత న్యాయవ్యవస్థ రాష్ట్రంగా ప్రధాన న్యాయమూర్తి ప్రకటించనున్నారు. ఈ రెండు రోజుల సదస్సులో పలువురు న్యాయమూర్తులు, విద్యావేత్తలు, సాంకేతిక నిపుణులు న్యాయ వ్యవస్థను బలోపేతం చేయడంలో సాంకేతికత పాత్రపై చర్చిస్తారు.

**NSD**

**REV. INTER MINISTERIAL- BRIEF**

2026 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి దేశంలో ఎరువుల లభ్యత సరిపడా ఉందని కేంద్రం తెలిపింది. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన అంతర్-మంత్రిత్వ శాఖల సమావేశంలో కేంద్ర ఎరువుల శాఖ అదనపు కార్యదర్శి అపర్ణా శర్మ మాట్లాడుతూ... ప్రస్తుతం దేశీయంగా 62.37 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువుల ఉత్పత్తి జరిగిందని, దిగుమతులు 15.39 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉన్నాయని తెలిపారు.

బైట్ ... అపర్ణా శర్మ

**NSD**

## IPL

ఐపిఎల్ క్రికకెట్లో భాగంగా ఈరోజు అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడతాయి. ఈ మ్యాచ్ రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది.

గత రాత్రి ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగిన ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌పై సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆరు వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది.

**NSD**

**IMD-WEATHER**

రాబోయే మూడు రోజుల పాటు పశ్చిమ రాజస్థాన్‌లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. అదేవిధంగా, రాబోయే రెండు రోజుల పాటు కోస్తాంధ్రప్రదేశ్, ఒడిశా, తమిళనాడు, పుదుచ్చేరి, కరైకల్ ప్రాంతాల్లో ఉక్కపోతతో కూడిన వేడి వాతావరణం ఉంటుందని తెలిపింది. తూర్పు రాజస్థాన్, కర్ణాటక, తెలంగాణ, కోస్తా ఆంధ్రప్రదేశ్, ఉత్తర కర్ణాటక, రాయలసీమ ప్రాంతాల్లో కూడా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.

**NSD**

**PARAS : MEENU EP-I 30.04.2026**

**EVE VAISHNAW - VANDE BHARAT**

Railways Minister Ashwini Vaishnaw has said that a major transformation has taken place in rail connectivity with the operationalisation of the rail link between Jammu and Srinagar. Addressing the gathering after flagging off the extended Srinagar-Jammu Vande Bharat Express service from Jammu Tawi Railway Station today, Mr Vaishnaw said, it will benefit passengers from all over the country by providing access by railway to the hilly region of Jammu and Kashmir. He said, the improved connectivity has significantly enhanced the ease of transportation of both goods and passengers in the region. He noted that following the abrogation of Article 370 in Jammu and Kashmir, the region has witnessed a continuous flow of development.

The Minister noted that the Vande Bharat service in Jammu and Kashmir has witnessed hundred per cent occupancy from the very first day of operations, reflecting strong public acceptance. Mr Vaishnaw further informed that Prime Minister Narendra Modi had inaugurated the Vande

Bharat train service from Katra to Kashmir in June last year, and since then, more than five lakh fifty thousand passengers have availed of this service. He said, keeping in view the rising passenger demand, the number of coaches in this train has been increased from 8 to 20.

**(Byte - Ashwini Vaishnaw)**

The Minister said that Jammu Tawi Railway Station is being redeveloped at a rapid pace with a modern design. Mr Vaishnaw informed that a total of four railway stations are currently being constructed or upgraded across Jammu and Kashmir to provide improved passenger amenities and infrastructure.

Speaking on the occasion, Union Minister of State in PMO, Dr Jitendra Singh said, the introduction of this direct train service to Jammu and Kashmir is set to significantly enhance ease of travel, improve logistics efficiency, and promote ease of doing business across the region. He emphasized that improved rail connectivity is expected to lead to a substantial rise in tourist and pilgrim inflow to important destinations in the region. Dr Singh said, this will also facilitate seamless and efficient movement of security personnel.

**(Byte - Jitendra Singh)**

The Regular services of Srinagar-Jammu Vande Bharat Express will begin from Saturday. The first service will depart from Jammu Tawi at 6:20 in the morning and will halt at Shri Mata Vaishno Devi Katra, Reasi, and Banihal stations. The train is scheduled to reach Srinagar at 11:10 AM, after completing the journey in around four hours and fifty minutes. On its return journey, the train will leave Srinagar at 2:00 in the afternoon and arrive at Jammu Tawi at 6:50 PM, on the same day.

**<><>DIPENDRA/KASHMIR/1756**

**PARAS EP-I 30.04.2026**

**PREZ- BUDDHA PURNIA EVE**

President Droupadi Murmu today extended greetings to the citizens on the eve of Buddha Purnima. In her message, President Murmu said that this sacred day marks the epoch-making events of lord Buddha’s advent on earth, enlightenment and Mahaparinirvana. She added that his eternal messages of compassion, non-violence, peace and knowledge will continue

to guide the entire humanity. The president further added that in today's world which is facing numerous challenges, the teachings of Bhagwan Buddha inspires everyone to tread on the path of peace, tolerance and mutual harmony. She urged the citizens to take resolve to imbibe his ideals and contribute to building a peaceful, inclusive and just society.

**<><>SUPARNA/ISHANI/1723 HRS**

**PARAS EP-1 30.04.2025**

**REV. INTER MINISTERIAL- BRIEF**

The government has reassured that fertilizer availability in the country remains sufficient, with supplies continuing to exceed requirements for the Kharif 2026 season. Addressing an inter-ministerial briefing in New Delhi today, Additional Secretary in the Department of Fertilizers, Aparna Sharma said that the domestic production of fertilizers has reached 62.37 LMT, while imports stand at about 15.39 LMT, taking total availability to around 78 LMT during the current period. She informed that global tenders have been floated to secure 38 LMT of urea and 19 LMT of phosphatic and potassic fertilizers. She emphasized that fertilizer security in the country remains strong, stable and well managed. **Byte-Aparna Sharma**

**Joint Secretary in the Ministry** of Petroleum and Natural Gas, Sujata Sharma said that there is uninterrupted supply of LPG, petrol and diesel across the country. She stated that domestic LPG supply is fully assured and no distributor is facing any dry-out situation. She said online LPG booking has increased to around 98 per cent, while about 93 per cent of deliveries are being authenticated through OTP. She added that around 43 thousand consumers have voluntarily surrendered their LPG connections in favour of PNG. She urged citizens to avoid panic buying and rely only on official information. **Byte- Sujata Sharma**

Additional Secretary in the Ministry of Ports, Shipping and Waterways, Mukesh Mangal said that all the seafarers in the region are safe and no incident involving Indian sea vessels has been reported in the last 24 hours. Mr Mangal said that the Ministry has facilitated the safe repatriation of more than two thousand eight hundred Indian seafarers so far including 28 in the last 24 hours. The Additional Secretary further said that port operations across the country remain normal and no congestion has been reported. **BYTE MUKESH MANGAL**

**<><>ISHANI/SAMARTH/AMAN/1632 HRS**

**PARAS EP-1 30.04.2025**
**SHIVRAJ SINGH CHOUHAN - ODISHA**

Agriculture, Farmers Welfare and Rural Development Minister Shivraj Singh Chouhan will be on a visit to Odisha tomorrow. During his visit, Mr Chouhan will participate in a program being organised by the Ministry of Rural Development in Rayagada. He will launch Pradhan Mantri Gram Sadak Yojana-IV, (PMGSY), which will extend a major developmental boost to the state. The Ministry of Rural Development informed that under this initiative, 8 hundred 27 road projects covering a total length of nearly 1 thousand 7 hundred 1 kilometres will be taken forward at a cost of over 1 thousand 6 hundred 98 crore rupees. It also said, the initiative will pave the way for 8 hundred 98 habitations to receive all-weather road connectivity for the first time, strengthening access to schools, hospitals, markets, and other essential services, while also accelerating socio-economic development.

The Ministry added that Odisha has already recorded notable progress under the Pradhan Mantri Gram Sadak Yojana. Under various components of PMGSY, a total of 17 thousand 9 hundred 63 roads covering 74 thousand 7 hundred 25 kilometres and 7 hundred 7 bridges have so far been sanctioned in the state. Meanwhile, 17 thousand 7 hundred 60 roads spanning 71 thousand 742 kilometres and 658 bridges have already been completed. The initiative has been linked to the vision of a Viksit Bharat through improved connectivity, faster economic activity, and the empowerment of remote habitations.

**<><>SUPARNA/NITIKA/1640 HRS**

**PARAS EP-I 30.04.2026**
**REV MINORITY AFFAIRS-HAJ**

Ministry of Minority Affairs today said, it is committed to making Haj accessible and affordable for every Indian Muslim. The Ministry said this in a social media post as concerns arose in several media platforms regarding increase in Haj airfare. It clarified that airlines had demanded three hundred to four hundred dollars due to rising fuel costs amid the West Asia crisis, however the Ministry capped it to one hundred dollars per pilgrim,

saving two to three hundred dollars. It pointed out that government has absorbed pressure and is protecting pilgrims from a far larger burden. The process was transparent and lawful, ensuring Haj 2026 operations are not disrupted for over a lakh registered pilgrims.

Meanwhile, Minority Affairs Minister Kiren Rijiju said that he respects the sentiments of countless families that Haj is a once-in-a-lifetime dream. The Minister said that the Government ensured through negotiations that the increase was restricted to just one hundred dollars, saving each pilgrim a significant amount. He further informed that the decision was taken transparently, in good faith, to ensure no disruption in the Haj 2026 operations.

**<><>SUPARNA/RISHU/1714 HRS**

**PARAS : MEENU EP-I 30.04.2026**

**SIKKIM -CJI CONCLAVE**

In Sikkim, a two day national conclave on Technology and Judicial Reform will be held in Gangtok from tomorrow. The event is being organised by the Sikkim High Court in collaboration with e - Commitee of Supreme Court of India. Chief Justice of India Surya Kant and Sikkim Chief Minister Prem Singh Tamang Golay will attend the inaugural program along with other dignitaries. In the same event, the Chief Justice of India will declare Sikkim as a paperless judiciary state. Several judges, legal luminaries, academicians and technology experts will deliberate on the evolving role of technology in strengthening judicial systems in the two day conclave.

<> **MANAS/GANGTOK/MAIL/1720 HRS.**

**TAPAN DP-I 30.04.2026**

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has forecast heat wave conditions over West Rajasthan for the next three days. Coastal Andhra Pradesh, Odisha, Tamil Nadu, Puducherry and Karaikal will experience hot and humid weather for the next two days. IMD has predicted heavy to very heavy rainfall over Arunachal Pradesh, Assam, Meghalaya, Nagaland, Manipur, Mizoram, Tripura, Sub Himalayan West Bengal and Sikkim tomorrow. Kerala, Mahe, Tamil Nadu, Puducherry and Karaikal will experience heavy rainfall till the 2nd of May. Further, thunderstorms and

lightning will prevail over Bihar, Uttarakhand, Chhattisgarh, Jharkhand, Madhya Pradesh, Odisha, West Bengal and north-eastern states tomorrow. Similar conditions will prevail over East Rajasthan, South Interior Karnataka, Telangana, Coastal Karnataka, Coastal Andhra Pradesh, North Interior Karnataka and Rayalaseema tomorrow.

**<><>AMAN/RISHU/1304 HRS**